క్లుప్తంగా

వైభవంగా అయ్యప్ప మెట్లపూజ



మెట్లపూజలో ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్: పట్టణంలోని శాస్త్రినగర్ ఆంజనేయస్వామి ఆలయంలో ఘనంగా మెట్లపూజ నిర్వహించారు. మాజీ సర్పంచ్ సాయిరిపద్మ, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాయిరి మహేందర్ ఆధ్వర్యంలో మెట్లపూజ నిర్వహించారు. పూజారులు రమేశ్‌శర్మ, లక్ష్మణశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయరమణారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్పస్వాములు భజన, నృత్యాలు చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి పాల్గొన్నారు.

విజ్ఞానయాత్రలో ప్రభుత్వ విద్యార్థులు



విజ్ఞానయాత్రలో విద్యార్థులు

ఓదెల: మండలంలోని హరిపురం ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆదివారం విజ్ఞానయాత్రకు తరలివెళ్లారు. ప్రధానోపాధ్యాయుడు మహేందర్‌రెడ్డి, ఉపాధ్యాయుడు సూత్రాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులు కొలనుపాకలోని మందిరం, యాదగిరి లక్ష్మీనరసింహస్వామిని, స్వర్ణగిరి దేవస్థానంతో పాటు పురాతన ఆలయాలను సందర్శించి వాటి చరిత్ర తెలుసుకున్నారు.

లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు



వీల్‌చైర్ అందిస్తున్న క్లబ్ సభ్యులు

గోదావరిఖనిటౌన్: లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వర్‌రావు అధికారిక పర్యటన సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం ఆదివారం పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్టడీ చైర్స్, ప్యాడ్స్, దివ్యాంగుడికి ట్రైసైకిల్, ఇద్దరు మహిళలకు కుట్టు మిషన్లు, పేద విద్యార్థికి సైకిల్ అందజేశారు. రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పి.మల్లిఖార్జున్, సెక్రటరీ ఎల్లప్ప, ట్రెజరర్ పి.గోవర్ధన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో క్లబ్ డిస్ట్రిక్ మాజీ గవర్నర్ ముద్దసాని ప్రమోద్‌కుమార్‌రెడ్డి, జోన్ చైర్మన్ కె.రాజేందర్, సభ్యులు మేడిశెట్టి గంగాధర్, శరత్‌బాబు, వెంకట్‌రెడ్డి, తిలక్ చక్రవర్తి, తానిపర్తి గోపాల్‌రావు, మనోజ్‌కుమార్ అగర్వాల్, బంక రామస్వామి, గుండ వీరేశం, గుగ్గిళ్ల రవీంద్రాచారి, కోలేటి శ్రీనివాస్, బిక్షపతి, సురేశ్, రమణయ్య, సారయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

మ్యాథ్స్ ఒలింపియాడ్‌కు స్పందన



మ్యాథ్స్ ఒలింపియాడ్ టెస్ట్‌లో విద్యార్థులు

సుల్తానాబాద్: విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడమే అల్ఫోర్స్ విద్యాసంస్థల లక్ష్యమని అల్ఫోర్స్ అధినేత నరేందర్‌రెడ్డి అన్నారు. గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఆదివారం సుల్తానాబాద్‌లోని అల్ఫోర్స్ పాఠశాలలో మ్యాథ్స్ ఒలింపియాడ్ టెస్ట్ నిర్వహించారు. జిల్లాలోని పలు పాఠశాలల నుంచి 517 మంది విద్యార్థులు పాల్గొన్నారు. నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా రామానుజన్ జయంతి సందర్భంగా మ్యాథ్స్ ఒలింపియాడ్ టెస్టు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతిభావంతులను గుర్తించి వారికి పారితోషంతో పాటు సర్టిఫికెట్స్ అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాప బృందం పాల్గొన్నారు.

నేడు టేబుల్ టెన్నిస్ పోటీలు

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో 16న టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు కోడెం అజయ్, కార్యదర్శి బొల్లి సత్యనారాయణ తెలిపారు. ఉమెన్స్, మెన్స్, బాల బాలికలకు 11, 13, 15, 17, 19ఏళ్ల విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. క్రీడాకారులు ఉదయం 9గంటలకు ఒరిజినల్ ఆధార్‌కార్డు, పాస్‌ఫొటోతో హాజరుకావాలన్నారు. ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ చివరి వారంలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు.





చెట్లకింద బోనాలు వండుతున్న భక్తులు

చెట్లకిందనే బోనాలు

- ఓదెల మల్లన్న జాతర భక్తులకు కనీస సౌకర్యాలు కరువు
- షెడ్లు ఏర్పాటు చేయాలని వేడుకోలు

ఓదెల: జిల్లాలోని ప్రముఖ శైవక్షేత్రం అయిన ఓదెల మల్లికార్జునస్వామి దేవస్థానంలో నీడ సౌకర్యం లేక భక్తులు చెట్లకిందనే వంటలు చేయడానికి ఇబ్బంది పడుతున్నారు. ఆరాధ్యదైవమైన ఓదెల మల్లన్న భక్తులు స్వామివారికి పట్నాలు, బోనాలు చెల్లిస్తారు. ఎలాంటి నీడ సౌకర్యం, షెడ్లు లేకపోవడంతో ఎండలో ఎండుతూ వర్షంలో తడుస్తూ బోనాలు చేస్తున్నారు. దేవస్థానం ద్వారా ఏటా రూ.కోట్ల ఆదాయం వస్తున్నప్పటికీ భక్తులకు సరిపడా షెడ్లు ఏర్పాటు చేయలేదు. ఆలయ చుట్టూ ఉన్న చెట్లకిందనే బసచేసి దానికిందనే స్వామివారికి పట్నం, బోనం మొక్కులు చెల్లిస్తున్నారు.

నిధులు మంజూరు చేయాలి

ప్రతీ ఆదివారం, బుధవారం భక్తులు అధిక సంఖ్యలో మల్లన్న దర్శనానికి వస్తారు. అయితే భక్తులు బోనాలు, వంటలు చేసుకునేందుకు గదులు లేవు. ప్రస్తుతం ఉన్న షెడ్లు కేవలం దాతలతో నడుస్తున్నవే గానీ ప్రభుత్వం, సంబంధిత శాఖాధికారులు మాత్రం షెడ్ల నిర్మాణాలకు నిధులు మాత్రం మంజూరు చేయలేదని విమర్శలు వినవస్తున్నాయి. ప్రభుత్వం వెంటనే భక్తులకు సరిపడా నీడ సౌకర్యం, వంటగదులు నిర్మించడం కోసం నిధులు మంజూరు చేయాలని భక్తులు కోరుతున్నారు.

సౌకర్యాలు కల్పించాలి



ఓదెల మల్లన్న దర్శనం కోసం ఏటా వస్తుంటాం. వంటగదులు లేక ఇబ్బందులు పడుతున్నం. 30ఏళ్ల నుంచి చెట్లకిందనే బోనాలు చెల్లిస్తున్నాం. కానీ గదులు నిర్మించకపోవటం దారుణం, భక్తులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలి.

– స్వరూప, భక్తురాలు, గంగిపల్లి

వర్షంలోనే బోనాలు



ఓదెల మల్లన్నకు చెట్లకిందనే బోనాలు చేస్తున్నాం. సరిపడా షెడ్లు లేకపోవడంతో నేలపైనే వంటలు చేస్తున్నాం. భక్తులకు సౌకర్యాలు కల్పించాలి. గతంలో కంటే ప్రస్తుతం భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారు. వంటలు చేసుకోవడానికి గదులు నిర్మించాలి.

– ప్రమీల, భక్తురాలు, జమ్మికుంట

చెట్లకిందే బోనాలు, పట్నాలు



ఓదెల మల్లన్న ఆవరణలో చెట్లకిందనే బోనాలు, పట్నాలు వేస్తున్నాం. భక్తులు చెట్లకిందనే వంటలు, బోనాలు తయారు చేస్తే అక్కడే బోనాలు వేస్తున్నాం. భక్తులకు షెడ్లు లేనందున చెట్లకింద, నేలపైనే బోనాలు వేస్తున్నారు.

– మొండయ్య, ఒగ్గుపూజారి ఓదెల

గ్రూప్–2 మొదటిరోజు పరీక్ష ప్రశాంతం



రామగిరి: పరీక్ష కేంద్రం వద్ద అభ్యర్థులు



సుల్తానాబాద్: పరిశీలిస్తున్న తహసీల్దార్

రామగిరి: మండలంలోని సెంటినరికాలనీ జేఎన్టీయూ కళాశాలలో ఆదివారం గ్రూప్2 పరీక్ష మొదటి రోజు ప్రశాంతంగా ముగిసింది. ఉదయం జరిగిన పరీక్షల్లో 932 మంది అభ్యర్థులకు గాను 492 మంది హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షలో 932 మందికి గాను 489 మంది హాజరైనట్లు ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా మంథని సీఐ రాజుగౌడ్, ఎస్సై చంద్రకుమార్, పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

గోదావరిఖనిటౌన్: పట్టణంలోని గ్రూప్–2 పరీక్ష కేంద్రాల్లో ఆదివారం పేపర్–1, 2 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. అభ్యర్థులను ఉదయం 8.30 గంటల నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. 9.30 గంటల తర్వాత వచ్చిన అభ్యర్థుల అనుమతిని అధికారులు నిరాకరించారు. దీంతో 8 మంది అభ్యర్థులు పరీక్షలు రాయకుండానే వెనుదిరిగారు. ఇందులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రంలో మైదంబండకు చెందిన ఎర్రం శారద, కమాన్‌పూర్ మండలం జూలపల్లికి చెందిన చొప్పరి నరేశ్, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వద్ద సుందిళ్లకు చెందిన ఖైరి ఉన్నీసా, స్రవంతి, యైటింక్లయిన్‌కాలనీకి చెందిన విజయ అలాగే శ్రీచైతన్య డిగ్రీ కళాశాల వద్ద మరో ముగ్గురు మొత్తం 8మంది అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి ఆలస్యంగా చేరుకోవడంతో పరీక్షలు రాయకుండానే వెనుదిరిగారు.

సుల్తానాబాద్: సుల్తానాబాద్‌లోని రెండు పరీక్ష కేంద్రాలను తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి తనిఖీ చేశారు. సీఐ సుబ్బారెడ్డి, ఎస్సై శ్రవణ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. 9నిమిషాలు ఆలస్యంగా రావడంతో ఒక అభ్యర్థిని పోలీసులు వెనక్కి పంపించివేశారు.

సంక్షిప్త వార్తలు

• నియామకం

జ్యోతినగర్: ఎన్టీపీసీ టౌన్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా వాసుబాబును నియమిస్తూ ఎన్టీపీసీ పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎండీ ఆసిఫ్ పాషా నియామక ఉత్తర్వులు అందించారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ సూచన మేరకు కాంగ్రెస్ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడు ఆదేశాల మేరకు నియామక ఉత్తర్వులను అందించినట్లు ఆసిఫ్ పాషా తెలిపారు.

• రాష్ట్ర బస్సుజాత పోస్టర్ ఆవిష్కరణ

పెద్దపల్లిరూరల్: ఆశావర్కర్ల సమస్యలు పరిష్కారానికి చేపట్టిన రాష్ట్ర బస్సుజాత పోస్టర్‌ను ఆదివారం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఆశావర్కర్ల రాష్ట్ర బస్సుజాత 17న పెద్దపల్లి జిల్లా కేంద్రానికి రానున్న సందర్భంగా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని యూనియన్ గౌరవ అధ్యక్షురాలు జి.జ్యోతి పిలుపునిచ్చారు. జ్యోతి, వెంకటేశ్వరి, అరుణ, పద్మ పాల్గొన్నారు.

• బస్సుజాత విజయవంతం చేయండి

మంథని: ఆశావర్కర్ల సమస్యల సాధనకు చేపట్టిన బస్సుజాత ఈ నెల 17న జిల్లా కేంద్రానికి చేరుతుందని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి జ్యోతి కోరారు. మంథనిలో ఆదివారం బస్సుజాత పోస్టర్ ఆవిష్కరించారు. మంథని నుంచి పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు బూడిద గణేశ్, ఆర్ల సందీప్, అశోక్, మహేందర్ ఉన్నారు.

• నేడు అయ్యప్ప మహా పడిపూజ

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్‌లో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయ ప్రాంగణంలో 16న ఉదయం అయ్యప్ప మహాపడిపూజ మహోత్సవం నిర్వహించనున్నట్లు అయ్యప్ప సేవాసమితి ఒక ప్రకటనలో తెలిపింది.

• టీయూడబ్ల్యూజే సభ్యత్వ నమోదు

గోదావరిఖని: టీయూడబ్ల్యూజే సభ్యత్వ నమోదును స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ప్రారంభించారు. జిల్లా అధ్యక్షుడు బుర్ర సంపత్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై యూనియన్ సభ్యత్వ నమోదు స్లిప్పులు అందజేశారు. యూనియన్ నాయకులు ఎం.వంశీ, కోల లక్ష్మణ్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు పూదరి కుమార్, ప్రధాన కార్యదర్శి పందిళ్ల శ్యాంసుందర్ పాల్గొన్నారు.

• తరచుగా దంత పరీక్షలు చేయించుకోవాలి

సుల్తానాబాద్: మనిషి సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా ఉండాలంటే తరచూ దంత వైద్య పరీక్షలు చేసుకోవాలని డెంటల్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దంత వైద్యుడు మణిదీప్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా కో–ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ఆదివారం సుల్తానాబాద్ లయన్స్ క్లబ్, డెంటల్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పల్లె దంత సేవ కార్యక్రమం నిర్వహించారు.

• అర్హులకు అన్యాయం

రామగిరి: భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు రావాల్సిన లేబర్ కార్డులు అనర్హులకు ఇవ్వడంతో అర్హులకు అన్యాయం జరుగుతుందని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిలువేరి స్వామి అన్నారు. మండలంలోని కల్వచర్లలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉన్నతాధికారులు స్పందించి గ్రామాల్లోని దళారులను, వారికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్.కె.షరీఫ్, సురేశ్, శంకర్, రాములు, మల్లయ్య, విష్ణువర్ధన్, సమ్మయ్య, సారయ్య, సంతోష్, రమేశ్ పాల్గొన్నారు.

• దుప్పట్ల పంపిణీ

మంథని: మంథనిలోని పేద విశ్వబ్రాహ్మణులకు వోపా (విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్) ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. వోపా ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగానే చలికాలంలో పేదవారికి దుప్పట్లు అందించినట్లు తెలిపారు. వోపా సంఘం నియోజకవర్గ గౌరవాధ్యక్షుడు మధూకర్, అధ్యక్షుడు కొమురోజు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ములుకల రాజశేఖర్, మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమ, స్వర్ణకార సంఘం అధ్యక్షుడు మోదుంపురం విజయ్‌కుమార్, గౌరవాధ్యక్షుడు తిరుమలేశ్ ఉన్నారు.

• ఐక్యతతోనే ప్రజాస్వామిక విప్లవం సాధ్యం

గోదావరిఖనిటౌన్: విప్లవ సంస్థల ఐక్యతతోనే నూతన ప్రజాస్వామిక విప్లవం సాధ్యమవుతుందని సీపీఐ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.గోవర్ధన్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ అన్నారు. మార్కండేయకాలనీలోని స్నేహ సాహితి గ్రంథాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల జనరల్ బాడీ సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈదునూరి రామకృష్ణ, మేకల రామన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు ఐ.రాజేశం, ఈసంపల్లి రాజేందర్, గుండేటి మల్లేశ్, పుట్టపాక స్వామి, చింతల శేఖర్, ప్రసాద్, దేవయ్య, పద్మ, సంపత్ పాల్గొన్నారు.

నూతన వధూవరులకు 'బండి' ఆశీర్వాదం



నూతన జంటతో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్

జూలపల్లి: మండలంలోని పెద్దాపూర్‌లో జరిగిన వివాహానికి ఆదివారం కేంద్రం హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పెద్దాపూర్ గ్రామానికి చెందిన నేరెళ్ల రాధ–శ్రీనివాస్ కూతురు నికిత సంజయ్‌కుమార్ వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. పార్టీ నాయకులు బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు జ్యోతిబసు, మండల అధ్యక్షుడు కొప్పుల మహేశ్, నాయకులు అమరగాని ప్రదీప్‌కుమార్, తీగెల మహేశ్, గుడూరి నర్సయ్య, నరేశ్, కోదాటి రమణారావు, బొడుగుల శ్రీనివాస్ ఉన్నారు.

సింగరేణి ఆస్పత్రి తనిఖీ



సేవలపై ఆరా తీస్తున్న సీఎండీ

గోదావరిఖని: స్థానిక సింగరేణి ఏరియా ఆస్పత్రిని సీఎండీ బలరామ్ ఆదివారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్మికులు, ఉద్యోగులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు.

ఆకట్టుకున్న జిల్లాస్థాయి పోటీలు

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీలోని కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం డ్రీం జూనియర్ కాలేజి సౌజన్యంతో స్పందన మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి డ్రాయింగ్ అండ్ జానపద నృత్యం పోటీలు నిర్వహించారు. 18పాఠశాలలకు చెందిన దాదాపు 800మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ట్రాస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి బహుమతులు అందజేశారు. ట్రాస్మా జిల్లా నాయకులు విజయానంద్, రాజయ్య, సంజీవ్, ఉమామహేశ్వర్, కుమార్, వెంకట్‌రెడ్డి, రామ్మూర్తి, స్పందన మోడల్‌స్కూల్ హెచ్‌ఎం రవీందర్, నిర్వాహకులు ఓదెల్‌యాదవ్ పాల్గొన్నారు.

నేత్రదానం

కమాన్‌పూర్: మండల కేంద్రానికి చెందిన జంగపెల్లి రాజమ్మ అనే వృద్ధురాలు శనివారం రాత్రి మృతి చెందింది. కాగా రాజమ్మ నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. కమాన్‌పూర్ లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి, నల్లవెల్లి శంకర్, జంగపెల్లి శ్రీనివాస్, అజయ్ పాల్గొన్నారు.

గాయపడిన మహిళను ఆస్పత్రిలో చేర్పించిన ఎస్సై



వివరాలు తెలుసుకుంటున్న ఎస్సై వెంకటస్వామి

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి సెంటర్ రాజీవ్ రహదారిపై గోదావరిఖనికి చెందిన లక్ష్మి ఆదివారం రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని గాయాలయ్యాయి. రోడ్డుపై వెళ్తున్న అంతర్గాం ఎస్సై వెంకటస్వామి గాయపడిన మహిళను చికిత్స నిమిత్తం గోదావరిఖని ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రికి తీసుకెళ్లారు. మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. మహిళను ఆస్పత్రికి తీసుకెళ్లిన ఎస్సైని పలువురు అభినందించారు.



రామగిరి: మండలంలోని నాగెపల్లి పల్లె ప్రకృతి వనం చుట్టూ కంచె లేకపోవడంతో పందులకు ఆవాసంగా మారింది. పందులు పల్లె ప్రకృతి వనంలోకి వచ్చి ఇష్టం వచ్చినట్లుగా తిరుగుతున్నాయి. అధికారులు చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

ప్రమాదరహిత సంస్థగా సింగరేణిని తీర్చిదిద్దాలి



మాట్లాడుతున్న జీఎం వెంకటేశ్వర్లు

రామగిరి: భద్రతా నియమాలు పాటిస్తూ సమష్టిగా పనిచేసి సింగరేణి సంస్థను ప్రమాదరహిత సంస్థగా తీర్చిదిద్దాలని ఏపీఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. 55వ వార్షిక భద్రతా పక్షోత్సవాలను పురస్కరించుకుని ఏపీఏ ఏరియాలోని వీటీసీని ఆదివారం భద్రతా తనిఖీ బృందం కన్వీనర్ కోటిరెడ్డితో కలిసి ఆయన పర్యటించారు. సింగరేణి సంస్థలో విధులు నిర్వహించే ఉద్యోగులకు ముందుగా వీటీసీ శిక్షణ నుంచే భద్రత, క్రమశిక్షణపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. వీటీసీలో నేర్పినటువంటి భద్రతా నియమాలు పాటిస్తూ అనుక్షణం భద్రతతో విధులు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. అనంతరం తనిఖీ బృందం సంబంధిత రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం బండి సత్యనారాయణ, మేనేజర్ సుర్జిత్, ఎస్ఈ ఎ.శ్రీనివాస్, తనిఖీ బృందం సభ్యులు వి.ఎస్.ఇందా, జ్ఞాన సంబందన్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

రాజ్యాంగం నీడలోనే అందరికీ రక్షణ



అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న చాడ వెంకటరెడ్డి

గోదావరిఖనిటౌన్: భారత రాజ్యాంగం నీడలోనే అందరికీ రక్షణ ఉందని, దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం, ఆలయ ఫౌండేషన్, తెలంగాణ అంబేడ్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో పూలే, అంబేడ్కర్ జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించారు. ఆయన హాజరై రాజేశ్ థియేటర్ తీన్‌రస్తా వద్ద గల మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహానికి, మున్సిపల్ టీ జంక్షన్ వద్ద గల అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. మైస రాజేశ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ నాయకుడు రియాజ్ అహ్మద్, సీపీఐ నాయకుడు తాండ్ర సదానందం, ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, మామిడిపల్లి బాపయ్య, కొంకటి లక్ష్మణ్, కాంపెల్లి సతీశ్, మంథన లింగయ్య, ఇరుగురాల కిష్టయ్య, మిట్టపల్లి రాజేంద్రకుమార్, ఆర్నకొండ వెంకటేశ్వర్లు, అంకూస్, రవీందర్‌కుమార్, శశిభూషణ్, రాజనర్సు, నారాయణ, రాజయ్య, రామస్వామి, శనిగరపు చంద్రశేఖర్, రవికుమార్ పాల్గొన్నారు.

హామీలు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలి

సుల్తానాబాద్: సర్వశిక్షా అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డిని కోరారు. జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కాంట్రాక్టు ఉద్యోగులందరికీ రెగ్యులర్ చేయాలని చేస్తున్న సమ్మెకు ఆయన సంఘీభావం ప్రకటించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ముఖ్య సలహాదారులు కుంబాల సుధాకర్, కేజీబీవీ రాష్ట్ర నాయకురాలు పుల్లూరి సంధ్యారాణి, రాజకుమార్, మల్లన్న పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలి

సుల్తానాబాద్: రాష్ట్రంలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దర్శన్‌గౌడ్ కోరారు. జిల్లా కేంద్రంలో సీపీఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకొన్నారు. సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ నూతన అధ్యక్షుడిగా మారేపల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా ప్రకాశ్‌రెడ్డి, జిల్లా కోశాధికారి మొగరం సుధాకర్, ఉపాధ్యక్షులుగా ప్రసుమతి, సంతోష్, రాష్ట్ర బాధ్యులుగా దొంతుల కుమార్, లింగం శ్రీనివాస్, కుల్ల రాజేందర్‌ను ఎన్నుకున్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు లెక్కల వీరేశం, రాష్ట్ర కోశాధికారి మారం లింగారెడ్డి, ఉపాధ్యక్షులు మంగ నరసింహులు, సంతోష్, దొమ్మటి రవి, దావు రాజిరెడ్డి, పోగుల రామయ్య, తూర్పాటి చంద్రశేఖర్, శ్రీవాణి, శైలజ, సతీశ్, అరుణ్ పాల్గొన్నారు.

వైభవంగా గురు దత్తాత్రేయస్వామి జయంతి



పూజలు చేస్తున్న అర్చకులు, అయ్యప్పస్వాములు

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం పర్మినెంట్ టౌన్‌షిప్‌లోని హరిహర ఆలయంలో ఆదివారం గురు దత్తాత్రేయ స్వామి జయంతి పౌర్ణమి వేడుకలను ఆదివారం వైభవంగా నిర్వహించారు. అర్చకులు బ్రహ్మశ్రీ వామన శర్మ శాస్త్రోక్తంగా దత్తాత్రేయ స్వామివారికి అభిషేకం జరిపి ప్రత్యేక పూజలు చేశారు. అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యుడు జనగామ తిరుపతి, నాయకులు బండారి కనకయ్య, అయ్యప్ప స్వాములు వేణుగోపాల్ గౌడ్, రాము స్వామి, భరత్ స్వామి, రమాకాంత్ స్వామి పాల్గొన్నారు.